



సమావేశంలో సంజయ్, జీవన్‌రెడ్డి అనుచరుల మధ్య వాగ్వాదం

కార్యకర్తల కృషి వల్లే అధికారంలోకి..

● ఓపిక పడితే కాంగ్రెస్‌లో అందరికీ అవకాశాలు

● 'స్థానిక' ఎన్నికల్లో కార్యకర్తలకు పదవులు

- 'స్థానిక' ఎన్నికల్లో గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలి
- మెజార్టీ సీట్లే లక్ష్యంగా పనిచేయాలి
- ఏడాదిలో ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించాలి
- స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లను గెలిస్తే పదేళ్ల పాటు అధికారంలో ఉంటాం
- జిల్లాకు త్వరలోనే మంత్రి పదవి
- ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాలు చేస్తున్న బీఆర్‌ఎస్ సోషల్ మీడియాను తిప్పికొట్టాలి
- పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో మహేష్‌కుమార్‌గౌడ్, దీపాదాస్ మున్షీ, జూపల్లి కృష్ణారావు

నిజామాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'కాంగ్రెస్ కార్యకర్తల్లో నిరాశ ఉంది. ఓపిక పడితే అందరికీ అవకాశాలు వస్తాయి. కార్యకర్తల కృషి వల్లే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. తాను 35 సంవత్సరాలు ఓపిక పడితేనే ఈ స్టేజీకి వచ్చాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలందరికీ పదవులు వస్తాయి' అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. డిచ్‌పల్లిలోని కేఎన్‌ఆర్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలకు అండగా ఉండి అందరినీ గెలిపించుకుంటామన్నారు. నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యలు ఉన్నా.. వాటన్నింటినీ వదిలిపెట్టి ఒకటిగా పనిచేయాలన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కృషి చేసి గెలిపించారని, వారి వల్లనే పార్టీ నిలబడిందన్నారు. సర్పంచ్ నుంచి జిల్లా పరిషత్ వరకు పదవులన్నింటిలో కార్యకర్తలే ఉండే విధంగా చూడాలన్నారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయని పనులన్నీ సంవత్సరంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు చేపట్టామన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర పథకాలను అమలు చేశామని వీటన్నింటిని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. సోషల్ మీడియా ద్వారా బీఆర్‌ఎస్ నేతలు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని దానిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఎంతో మంది నేతలు ఎదిగారని అన్నారు. అర్గుల రాజారాం, బాలాగౌడ్, డి.శ్రీనివాస్ నుంచి ఇప్పటి నేతల వరకు దీర్ఘకాలికంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఏడాదిలో కార్యకర్త లకు ఏం జరగకున్నా.. వచ్చే ఎన్నికల్లో అందరికీ పదవులు వస్తాయన్నారు. రైతులకు రుణమాఫీ కొనసాగిస్తామన్నారు. అన్ని రకాల రైతులను ఆదుకుంటామన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే రైతుభరోసాను ఎకారకు రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తామన్నారు. జిల్లాకు మంత్రి పదవి కూడా వస్తుందన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా జిల్లాలోని ఐదుగురు నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ఆయన అన్నారు. పూర్తిస్థాయిలో పని చేసిన వారికి పదవులు వస్తాయని తెలిపారు. తాను ఈ జిల్లా వాసినేనని, అన్ని స్థానాలు గెలుచుకుంటే రాష్ట్ర స్థాయిలో కూడా పేరు ఉంటుందని అన్నారు. ఇప్పటి నుంచే ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ఇంటింటికీ తీసుకువెళ్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని మహేష్ కుమార్‌గౌడ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, చిత్రంలో మంత్రి జూపల్లి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి

జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం

● సంజయ్, జీవన్‌రెడ్డి అనుచరులకు సర్దిచెప్పిన పార్టీ నేతలు

డిచ్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశం వద్ద జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంతకం చేసేందుకు చూడగా.. పేరు లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ రావడంతో.. జీవన్‌రెడ్డి ఒకింత అసహనానికి గురయ్యారు. దీంతో అక్కడే ఉన్న నాయకులు బతిమాలాడడంతో ఆయన వేదికపైకి వచ్చి కూర్చున్నారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో మధ్యలో వచ్చి చేరిన వారి కంటే.. పార్టీ వెంట నడిచే వారికే అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీ కండువా కప్పుకొని వచ్చిన వారికి ఇవ్వొద్దన్నారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుల మధ్య మరోసారి వాగ్వాదం చోటు చేసుకుంది. చివరకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు మరికొందరు నేతలు సర్దిచెప్పడంతో ఇరువర్గాల కార్యకర్తలు శాంతించారు. అదే రీతిలో స్టేజి పైన, హాల్‌లో కుర్చీల విషయంలోనూ మరోసారి ఇద్దరు నేతల అనుచరుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో.. సమావేశంలో ఉన్న వారు ఆందోళనకు గురయ్యారు. దీంతో నేతలు వారికి సర్దిచెప్పడంతో.. ఆ తర్వాత సమావేశం సాఫీగా జరిగింది.

స్థానిక ఎన్నికల్లో అన్ని సీట్లను గెలుచుకోవాలి : దీపాదాస్ మున్షీ

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సీట్లను గెలుచుకునే విధంగా నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన విధంగానే నిజామాబాద్ జోడో అనే విధంగా పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని సీట్లు గెలుచుకునే విధంగా పనిచేయాలన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న అంతర్గత కలహాలను వదిలిపెట్టాలన్నారు. పదేళ్ల పాటు పోరాటం చేసి పార్టీని అధికారంలోకి తెచ్చారని ప్రస్తుతం అదే రీతిలో పనిచేస్తే కార్యకర్తలకు తగిన పదవులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల్లో అన్ని పదవుల్లో పార్టీ నేతలు ఉండే విధంగా కృషి చేయాలన్నారు. త్వరలోనే జిల్లాకు మంత్రి కూడా వస్తారని ఆమె తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

మరో పదేళ్లు అధికారంలో ఉండే విధంగా కృషి చేయాలి..

: జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

కాంగ్రెస్ పార్టీ మరో పదేళ్ల అధికారంలో ఉండే విధంగా కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. స్థానిక సంస్థల్లో గెలిస్తే పదేళ్ల పాటు ప్రభుత్వం ఉంటుందన్నారు. సర్పంచ్ నుంచి జడ్పీటీసీ వరకు నేతలు ఉంటే వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందన్నారు. మున్సిపాలిటీలోనూ అదే రీతిలో కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

వచ్చే ఎన్నికలు కార్యకర్తలకు పండుగే..

:రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ కార్యకర్తలకు పండుగేనని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పదేళ్లు ఓపిక పట్టిన కార్యకర్తలందరికీ ఈ ఎన్నికల ద్వారా పదవులు వస్తాయన్నారు. ఇన్ని రోజులు తమను గెలిపించారని ఇక మిమ్మల్ని గెలిపించే బాధ్యత తమదేనని ఆయన అన్నారు. అన్ని స్థాయిలోని నేతలు, కార్యకర్తలకు అండగా ఉండి గెలుపించుకుంటామన్నారు.



పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు

కదలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత నిర్వహించిన సమావేశం విజయవంతమైంది. ఈ సమావేశానికి పార్లమెంట్ పరిధిలోని రెండు జిల్లాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, మార్కెట్ కమిటీ, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారితో పాటు మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆయా మండలాల పరిధిలోని నేతలు హాజరయ్యారు. తమ నియోజకవర్గాల వారిగా రావడంతో పాటు సమావేశం విజయవంతం అయ్యే విధంగా పాల్గొన్నారు. పాలనకు వచ్చిన సంవత్సరం తర్వాత ఈ సమావేశం నిర్వహించడంతో క్యాడర్‌లో జోష్ కనిపించింది. సంవత్సరం పాటు నేతలందరూ బిజీగా ఉన్నా ఎన్నికల కోసం ఈ సమావేశం నిర్వహించడం కలిసివస్తుందని గ్రామ, మండలస్థాయి నేతలు అభిప్రాయపడ్డారు. ఇదే ఊపుతో పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో కీలకమైన సీట్లను సాధించవచ్చని నేతలు భావిస్తున్నారు. నేతలందరూ ఈ సమావేశంలో కలుసుకోవడంతో క్యాడర్‌లో జోష్ కనిపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

● ఇతర పంటలతో పాటు కూరగాయలను పండించాలి ● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నగరంలో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఖిల్లా, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ఆధారిత రైతులకు అండగా ఉంటుందని రైతులు వివిధ పంటలతో పాటు కూరగాయలను సైతం పండించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్‌లో మంగళవారం కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి గంజ్‌లో చిరు కూరగాయల వ్యాపారులకు కల్పిస్తున్న వసతులపై ఎమ్మెల్యేకు వివరించారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన కూరగాయల వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ.. వివిధ పంటలతో పాటు కూరగాయల సాగు చేసిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని అన్నారు. రైతులకు ఇస్తున్నట్లుగా రూ.2లక్షల రుణమాఫీ, రైతుబీమా, రైతుభరోసా పథకం సైతం వర్తించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందన్నారు. కూరగాయలు పండించే వారు ప్రభుత్వం అందించే డ్రిప్ ఇరిగేషన్‌ను కూడా వినియోగించుకోవాలన్నారు. గాంధీగంజ్‌లో మరిన్ని వసతులను కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం హోల్‌సెల్ కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అక్కడ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం 60 మంది హోల్‌సెల్ వ్యాపారాలు చేసుకుంటున్నారని, వారికి మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా మార్కెట్ సమీపంలో గల ప్రభుత్వ భూమి ఉంటే అందులో మరిన్ని కూరగాయల షెడ్‌లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గడుగు గంగాధర్, శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగేటి రాంచందర్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ నగేష్‌రెడ్డి, డైరెక్టర్లు మల్లేష్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిషన్ ఇనాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి లాబాన్, కిషన్, మధుసూదన్, సిబ్బంది ఉన్నారు.



'ఆన్‌లైన్'లో అడ్డగోలు వడ్డీ వసూళ్లు!

- ఉమ్మడి జిల్లాలో మితిమీరుతున్న ఆన్‌లైన్‌యాప్ ఆగడాలు
- ఆదమరిచి అప్పుతీసుకుంటే అంతే సంగతి
- అప్పు తీర్చకపోతే మానసికంగా వేధిస్తున్న యాప్ నిర్వాహకులు
- జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు

కామారెడ్డి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గతంలో నేరుగా తీసుకున్న అప్పులతోనే ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. సరైన సమయానికి అప్పులు చెల్లించకపోతే ఇంటి వద్దకు వచ్చి అప్పులోల్లు నానా హంగామా చేసేవారు. అయితే ఇప్పుడు అంతకు మించి ఆగడాలకు పాల్పడుతున్నారని కొందరు ఆన్‌లైన్ మోసగాళ్లు. ఆన్‌లైన్ యాప్ ద్వారా అడ్డగోలుగా వడ్డీ వసూలు చేయడం మొదలు.. వారు అడిగినంత ఇవ్వకుంటే మానసికంగా వేధించడం.. చార్జీలంటూ డబ్బులు కాజేయడం లాంటివి చేస్తున్నారు. ఒకవేళ అప్పు ఇచ్చి సరైన సమయానికి కట్టకపోతే ఆ కుటుంబసభ్యుల ఫొటోలను మార్ఫింగ్ చేసి మరీ బెదిరిస్తున్నారు. మూడు రోజుల క్రితం కామారెడ్డి జిల్లా లింగంపేట మండలానికి చెందిన ఓ యువకుడు లోన్‌యాప్ నిర్వాహకుల బారిన పడ్డాడు. రూ.10లక్షల గృహరుణం అందిస్తామని బెంగూళూర్‌కు చెందిన లోన్‌యాప్ నిర్వాహకుడు ఫోన్ చేశాడు. ఇందుకు గాను కొంత డబ్బులు చెల్లిస్తే రూ.10లక్షల వరకు రుణం మంజూరుచేస్తామని చెప్పడంతో విడుతల వారీగా రూ.52,500 ఒకే రోజు పంపాడు. డబ్బులు పంపి రుణం కోసం తనకు వచ్చిన ఫోన్‌నంబర్‌కు మాట్లాడగా తనకు తెలియదని సమాధానం రావడంతో తాను మోసపోయానని సదరు యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలోనూ కామారెడ్డి పట్టణానికి చెందిన ఓ యువకుడు గృహరుణం తీసుకుని అమౌంట్ చెల్లించకపోవడంతో ఫొటోలను మార్ఫిడి చేసి నగ్నఫొటోలు పోస్టుచేసి బ్లాక్‌మెయిల్‌కు లోన్‌యాప్ నిర్వాహకులు పాల్పడుతూ వచ్చారు. ఇలా అనేక మంది ఏదో రకంగా లోన్‌యాప్ ద్వారా మానసికంగా ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యల వరకు చేరుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఆన్‌లైన్‌లో లింక్‌లు పంపుతున్న నిర్వాహకులు

ఆన్‌లైన్‌లో ఎక్కువ సేపు గడిపేవారికి లోన్‌యాప్‌లకు సంబంధించిన లింక్‌లు పంపుతారు. ఎలాంటి డాక్యుమెంట్‌లు అవసరం లేకుండానే రెండు నిమిషాలలో లోన్ పొందారంటూ సెల్‌ఫోన్‌కు మెసేజ్ పంపుతారు, లేదంటే ఫోన్ చేస్తారు. లోన్ మంజూరైందని, ఎలాంటి ష్యూరిటి అవసరం లేదని నిత్యం మెసేజ్‌లు చేస్తారు. ఇలా వచ్చిన మెసేజ్‌ల్లో లింక్ ఓపెన్‌చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తారు. వాటిని ఓపెన్ చేయగానే తమకు సంబంధించిన పాన్‌కార్డు, ఆధార్‌కార్డు,సెల్‌ఫోన్‌లో గూగుల్ డ్రైవ్‌కు లింక్ అయిన అన్ని కాంటాక్ట్ నెంబర్‌లు తమకు పంపించేలా చూసుకుంటారు. అలా అన్నింటినీ ఓకే చేసిన తర్వాత మొదటి తాము పంపిన సందేశంలో అర్హులని చూపించిన నగదుకు.. వారి ఇచ్చే నగదుకు పొంతన

మిగతా 8వ పేజీలో...

ఆన్‌లైన్ మోసంతో రూ.4లక్షల 30వేల టోకరా

● వేల్పూర్‌లో వెలుగు చూసిన ఘటన

వేల్పూర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఆన్‌లైన్ మోసగాడి బారిన పడి రూ.4లక్షల 30వేలు పోగొట్టుకున్న ఘటన వెలుగు చూసింది. ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలానికి చెందిన ఓ వ్యక్తికి ఫేస్‌బుక్ చూస్తుండగా ఒక లింక్ వచ్చింది. ఆ లింక్‌ను ఓపెన్ చేయగా అతనికి ఆన్‌లైన్ గేమ్ ద్వారా డబ్బులు సంపాదించడం కోసం సహాయం చేస్తామని, గేమ్ ఆడటానికి రిజిస్ట్రేషన్ కోసం రూ.1100 పంపాలని తెలపగా అతను పంపించాడు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత కూడా పలుదఫాలుగా మొత్తం రూ.4లక్షల30వేలను ఫోన్‌పే ద్వారా గుర్తు తెలియని వ్యక్తికి పంపించాడు. అయితే డబ్బుల కోసం తిరిగి సదరు వ్యక్తికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ సెల్‌పోర్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సంజీవ్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ వస్తే ఎవరూ స్పందించవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడవద్దని ఎస్సై సంజీవ్ ప్రజలకు సూచించారు.

ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో బోధించాలి : ఎమ్మెల్యే ధన్‌పాల్



విద్యార్థులతో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్యార్థులకు బోధించి ఉన్నత విద్యార్థులుగా తీర్చి దిద్దాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, బస్తీ దవాఖానాలను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నగరంలోని 34వ డివిజన్ మిర్చీ కంపౌండ్ లోగల ఉన్నత పాఠశాల, బస్తీ దవాఖానాలో అందిస్తున్న వసతులపై ఆరా తీశారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. బస్తీ దవాఖానాకు చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు, మౌలిక సౌకర్యాలు అన్ని ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య 40 మాత్రమే ఉందని, అందుకు సరైన విద్య అందించకపోవడమే కారణం ఎమ్మెల్యే అన్నారు. విద్యా సంవత్సరం మొదలై ఏడు నెలలు పూర్తి కావస్తున్నా మిర్చీకంపౌండ్‌లోని ఉర్దూ మీడియా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్య ప్రాథమిక దశలోనే ఉందని మండిపడ్డారు. ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గత నాలుగు రోజుల నుంచి రావడం లేదని ఆమెకు బదులు వేరే టీచర్‌ను పెట్టి నడిపిస్తూ పాఠశాలకు రాని విద్యార్థులు వచ్చినట్లు రిజిస్టర్‌లో హాజరు వేయడంపై మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారికి వెంటనే ఫోన్‌లో సంప్రదించి ఉర్దూ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే సంవత్సరానికి మిర్చీ కంపౌండ్ పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించే విధంగా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. బస్తీ దవాఖానాలో అన్ని వసతులు ఉన్నప్పటికీ డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బస్తీ ప్రజలకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్‌లో

మిగతా 8వ పేజీలో...

బస్సు డిపో ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే


మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

పెద్ద కొడప్గల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్రరవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి జుక్కల్ నియోజక వర్గ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకరాగా మంత్రి సమస్యలు తీర్చడం పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజక వర్గంలోని రహదారి గల ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరడంతో పాటు, జుక్కల్ నియోజక వర్గంలో బస్సు డిపో మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో పాటుగానే నియోజక వర్గంలో బీసీస్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని మంత్రికి కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈసమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకరాగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అల్లకొండ ఖిల్లా మరమ్మతులకు నివేదిక పంపాలి


ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రామాగౌడ్

ఆర్మూర్‌రూరల్,జనవరి7(ఆంధ్రజ్యోతి):బాల్కొండ నియోజక వర్గంలో పురాతనమైన అల్లకొండ ఖిల్లా మరమ్మతుల కోసం కలెక్టర్ నివేదన పంపాలని కోరుతూ మంగళవారం ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు అధ్యక్షుడు మోతె రామాగౌడ్ అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు బీఆర్.నర్సింగ్‌రావు ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు.

ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన


నందిపేట విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చిరంజీవి

నందిపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోమంగళవారం విద్యార్థులకు రోడ్డుభద్రత, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ఆవశ్యకతపై ఎస్ఐ ఎం చిరంజీవి అవగాహన కల్పించారు. అంతే కాకుండా సైబర్ నేరాలు, మద్యపానం, ధూమపానం, మత్తు పదార్థాలతో జరిగే నష్టాల గురించి వివరించారు. యాంటీ ర్యాగింగ్, డయల్ 100, మహిళా భద్రత, క్రమ శిక్షణ గురించి ఎస్ఐ ఎం చిరంజీవి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌రాజ్‌కుమార్, విభాగా ధిప తులు కిషోర్, లావణ్య, లక్ష్మణ్ శాస్త్రి, ఆధ్యాపకులు, పోలీస్ సిబ్బంది రమేష్ నాయక్, గంగనర్సయ్య, కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

వాహనాల తనిఖీలో నగదు పట్టివేత

ధర్పల్లి, జనవరి7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారులో గల దుబ్బాక రోడ్‌లో అనుమానాస్పదంగా తరలిస్తున్న రూ.10లక్షల 50వేలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలిపారు. దుబ్బాక రోడ్డులో వాహనానిన తనిఖీ చేస్తుండగా వాడి గ్రామానికి చెందిన కట్ట అరుణ్, సిద్దయిపేట గ్రామానికి చెందిన లింగాపురం సాయిలు ఇద్దరు కలిసి బైక్‌పై వెళ్తుండగా వాహనాల్లో తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబ డించి పట్టుకున్నారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న సంచు ల్లో రూ.10లక్షల 50వేలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని పోలీసులు అడుగగా, పొంతన లేని సమాధానం చెప్పారు.ఈ డబ్బులు కోరుట్లకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఇచ్చినట్టు వారు పొందనలేని సమాధానం చెప్పడంతో అట్టి మొత్తాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రూ.10 లక్షల 50వేలను ఐటి అధికారులకు అప్పజెప్పనున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రైతులకు మద్దతుగా రాస్తారోకో


సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డి/కోటగిరి/దోమకొండ జనవరి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు, నాయకులు మంగళవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి సిఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యం అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ, రైతులను నట్టేటా ముంచుతూ మేనిఫెస్టోలో చెప్పిన రైతు డిక్లరేషన్ ప్రకారం హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలమైన రైతును రుణమాఫీ అందరికీ చేయలేదని రైతు భరోసాన్ని ఇవ్వలేదని కౌలు రైతులకు ఆదుకోలేదని వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బుచ్చిరెడ్డి,మాజీమార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్‌గుప్తా,నాయకులు దండబోయిన సిద్ధరాములు, మాజీ ఎంపీటీసీ రాజాగౌడ్, కాసర్ల రాజేందర్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు,నాయకులు,రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి బీఆర్ఎస్ నాయకులు నవీన్, గణేష్, రమేష్, సాయిలు, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దోమకొండ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు ముత్యంపేట విండో చైర్మన్ తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

● ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి అని ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు ఉషగౌడ్, సామెల్, నాయకులు ఎల్లారెడ్డి వెంకటేశం,సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేం దర్ రెడ్డి,నాగంగోపికృష్ణ, షేకావత్‌అలి గఫర్, విద్యాసాగర్, తిరుపతి, సంజీవ్ రెడ్డి, ముజీబ్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ఓట్లు వేశారు.. హృదయం గల ప్రభుత్వం వచ్చింది

బోధన్‌రూరల్,జనవరి7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరారని, ప్రజల ఓట్లతోనే తెలంగాణలో హృదయం గల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ప్రజలు మత సామరస్యంతో మెలగాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ప్రభుత్వ క్రిస్మస్ సంబరాల్లో భాగంగా కేక్ కట్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని పునర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో 75శాతం మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 58వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. గత ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు సైతం ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంవత్సరానికి 12వేల రూపాయలు త్వరలోనే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 10సంవత్సరాలు కేసీఆర్ ఫ్యాక్టరీని తెరిపించలేకపోయారని, పది సంవత్సరాల తర్వాత ప్రజలు కేసీఆర్‌కు విశ్రాంతి కల్పించారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. వచ్చే సంస్థగత ఎన్నికలలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యరాము, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ అనంతయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: బీజేపీ సీనియర్ నాయకుడు, జిల్లా అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి మంగళవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేస్తున్న సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలకు చేరువ అవుతున్నాయన్నారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, సాయిరెడ్డి, సురేందర్ గౌడ్, ధనుంజయ్, శ్రీను, ఖుద్దుస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో క్రిస్మస్ సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

స్వామి వివేకానంద ఆశయాలతో ముందుకు సాగాలి

● కోటగిరిలో వివేకానంద విగ్రహ ఆవిష్కరణ ● హాజరైన రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానందజీ, మాజీ ఎంపీ బీబీపాటిల్


కోటగిరిలో వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి బోధమయానందజీ

కోటగిరి,జనవరి7(ఆంధ్రజ్యోతి): భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన మహనీయుడు స్వామి వికావేనంద అని, యువత ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానందజీ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని మంగళవారం ఆయన మాజీ ఎంపీ బీబీపాటిల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద సందేశాలు ప్రపంచం గుర్తించిందన్నారు. విదేశాలలో ఆయన చేసిన ఉపన్యాసాలు భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశాయని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో పుట్టిన ప్రతీ ఒక్కరు దేశ సంస్కృతిని, సంప్రదాయాలను పాటించాలని సూచించారు. తల్లిదండ్రులను, గురువులను, కుటుంబ వ్యవస్థను గౌరవించాలని పేర్కొన్నారు. చదువుతో పాటు సామాజిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు చిన్ననాటి నుంచి కుటుంబ విలువలు నేర్పాలన్నారు. మహిళలు టీవీ సీరియళ్లను చూస్తూ కాలక్షేపం చేయడం సరికాదన్నారు. తమ పిల్లల చదువు, భవిష్యత్‌పై ఒక పాఠ్యాంశంగా నేర్పాలని గుర్తు చేశారు. భారత దేశంలో యువత అమెరికా లాంటి దేశాల జనాభాతో సరి సమానం అన్నారు. యువత స్వామి వివేకానంద ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. కార్యక్రమానికి ముందు చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, అఖిల భారత సామాజిక సమరసత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, పీవీ సుబ్బారావు, వివేకానంద స్కూల్ యాజమాన్యం శివ శ్రీనివాస్, హన్మంత రావు, రజిని, వ్యాపార వేత్త పోల విఠల్ రావు, ఇందూర్ స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

బోధన్‌రూరల్,జనవరి7(ఆంధ్రజ్యోతి):హమాలీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని హమాలీలు చేస్తున్న నిరసనలో భాగంగా మంగళవారం బోధన్‌లోని మార్కెట్ కమిటీలో లారీలను అడ్డుకున్నారు.ఈసందర్భంగా ప్రభుత్వం హమాలీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ గోదాం నుంచిబియ్యం తరలిస్తున్నలారీలకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేయడంతో లారీలుభారీసంఖ్యలో నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం సొంత పూచికత్తులో పంపించారు.

వేల్పూర్:మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద సివిల్ సప్లయ్ కార్పోరేషన్ హమాలీలు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి జంబవా చామర్, ఉపాధ్యక్షుడు పాల్‌రాజ్ శివకుమార్,పి.నారాయణ పాల్గొన్నారు.

పెర్కిట్:గత ఏడు రోజులుగా ఆర్మూర్ పట్టణంలో మార్కెట్‌యార్డులో సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా నాయకులు ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన హమలీ చార్జీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని, ఈ సమయంలో పోలీసులు హమాలీలను అరెస్టు చేయడం సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో మౌలన, శ్రీకాంత్, మాదరి నరేష్, దుర్గం రాజేందర్, శీను, రహీం, ఫిరోజ్, పరశురాం, కిష్టయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్ని: సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన క్వింటాలకు రూ.29వేతనం అమలు చేయాలని హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, రైతు సంఘం నాయకులు లక్ష్మణ్, రాములు, హమాలీ యూనియన్ నాయకులు యాదవ్, గౌస్, ఖాజా, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో పోలీసులు అరెస్టు చేసిన సివిల్ సప్లయ్ హమాలీలు

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి


ఆలూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌రూరల్/కోటగిరి/పెర్కిట్ జనవరి7(ఆంధ్రజ్యోతి): బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆలూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బండారి యాదగిరి మాట్లా డుతూ బీసీల రిజర్వేషన్‌ను 42శాతం చేస్తామని హామీ ఇచ్చి సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ సంవత్సరం బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ.25కోట్లు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారని విమర్శిం చారు. బీసీలను మోసగించిన సీఎం రేవంత్‌రెడ్డికి రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. గత పదేళ్ళలో బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి, మల్లయ్య, అరుణ్, మల్లేష్, ప్రణయ్‌తేజ, సుబాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి బీజేపీ నాయకులు నవీన్, గంగాధర్, వాసు, జగదీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఓబీసీమోర్చ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్‌కుమార్, పట్టణ ప్రధానకార్యదర్శి పులి యుగంధర్, మిర్యాల్‌కర్ కిర ణ్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధానకార్యదర్శి ఉదయ్‌గౌడ్, కార్యదర్శి దక్షిణ మూర్తి,బట్టురాము, నవీన్, దాసరి గోపికృష్ణలు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

ఏర్గట్ల, జనవరి 7(ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు గ్రామాల్లో మంగళ వారం మండల వ్యవసాయాధికారులు జొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భం గా ఏవో వైష్ణవ్ మాట్లాడుతూ జొన్న పంటలో పేను బంక తీవ్రంగా ఉన్నట్లు గమనించామని, పంట చివరి దశలో ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని, దానికోసం అసిఫెట్ (75శాతంఎస్‌పి) 1.5గ్రాము లీటర్ నీటికి లేదా అసిటామిప్రిడ్ (20శాతంఎస్‌పి)0.4గ్రాము లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రైతులు పాల్గొన్నారు.

బాలికను వేధించిన కేసులో ఒకరికి రిమాండ్

డొంకేశ్వర్,జనవరి7(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని ఓ గ్రామంలో బాలికను వేధించి ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపించిన ఘటనలో ముంతెన తిరుపతి అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. బాధితురాలు హైదరాబాద్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


ముప్కాల్‌లో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

భీమ్‌గల్, జనవరి7(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా 2025డైరీ, క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పాటుపడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని తెలియజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.బాలయ్య, జిల్లాఉపాధ్య క్షుడు దాసరి పెంటన్న, మండల ప్రధానకార్యదర్శి గుట్టు ఈశ్వర్, డీటీఎఫ్ మం డల ఉపాధ్యక్షురాలు సంగీత,రంజిత్,శ్రీకాంత్, మధుకర్ పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 క్యాలెండర్, డైరీలను మంగళవారం మండల విద్యాధికారి జక్కుల రవి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓ.రమేష్, ఎ.రఘు, ప్రభాకర్, గంగాధర్, నర్సయ్య, చంద్రశేఖర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ కార్యాలయంలో మంగళవారం బోధన్ పట్టణ బ్రాహ్మణ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహరాజ్ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజ్ స్వర్గధామంలో నీటి వసతిని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, దాము, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, బ్రాహ్మణ సేవా సమాజ్ గౌరవ అధ్యక్షులు వినోద్ పట్వారీ, ఆర్గనైజేషన్ సెక్రెటరీ మదన్ రావు, సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ రావు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

మోర్తాడ్, జనవరి7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీబీసీ కాలనీలో మంగళవారం జీవితంపై విరక్తి చెందిన పాటిల్ దీపక్(30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై విక్రం తెలిపారు. గుజరాత్‌లోని సూరాత్‌కు చెందిన పాటిల్‌దీపక్ కూలి చేసుకొని కుటుంబాన్ని పోషించేవాడని కాగా గత సంవత్సరం నుంచి తాగుడికి బానిసై రోజు తాగి భార్యతో గొడవపడేవాడని ఎస్సై తెలిపారు. సోమవారం రాత్రి తాగి ఇంటికి రాగా భార్య మందగింజడంతో ఆమెతో భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్ళిపోయాడని తెలిపారు. రాత్రి ఎస్సీ, బీసీ కాలనీలో టెకు చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని ఎస్సై తెలిపారు. మృతుని భార్య పాటిల్ రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

'పది' పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్


చందూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

మోస్రా,జనవరి7(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర్లో ఉందని సిలబస్ పూర్తి అయిందా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి 10/10జీపీఏ మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఫేషియల్ అటెండెన్స్‌ను తప్పకుండా పెట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజనం రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం మండలంలోని కారేగాం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డిని తీసుకొని వెళ్లి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈవో సీసీ రాజేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

'వెయ్యి గొంతులు, లక్ష డప్పులను విజయవంతం చేయాలి'


నూతన ఎన్నికైన మండల కమిటీని అభినందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, జనవరి7(ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిర్వహించతలపెట్టిన వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ పింజం వెంకటేస్వామి, జిల్లా ఇన్‌చార్జీ మైలారం బాలు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల మాదిగలు విద్య, ఉద్యోగ, సాంఘీక సంక్షేమ రంగాల్లో వెనుకబడిపోయారని,సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీవర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, తద్వారా 30ఏళ్ళ పోరాటం లభించిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి మాదిగలు మోసం చేశారని ధ్వజమెత్తారు.మండల అధ్యక్షు డిగా మైలారం రాము, ప్రధానకార్యదర్శిగా నూత్‌పల్లి సంతోష్, అధికార ప్రతినిధిగా సుద్దపల్లి గణేష్, కోశాధికారిగా మంగ్లారం రవి, ఉపాధ్య క్షుడుగా బొద్దులు రోహిత్, నల్లూరి చింటు, కార్యదర్శిగా మేదరి రమేష్, కార్యవర్గస భ్యులుగా పలు వురిని ఏకగ్రీవంగా ఎన్నుకొని అబినందించారు. ఈకార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవురి శ్యామ్, నవీన్,గంగాధర్, సాయన్న పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో విద్యార్థులకు శిక్షణ

మోర్తాడ్, జనవరి7(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కౌమారదశ శిక్షణలో భాగంగా వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో కౌమారదశ మార్పులు, రక్తహీనత, వ్యక్తిత మార్పులు, హెచ్ఐవీ, ఎయిడ్స్ తదితర వాటి గురించి వివరించారు. వర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మల్లికార్జున్, సరిత 8, 9, 10 తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం తమ్మిరెడ్డి, పీఈటీ సింధుజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి జైలు

మాక్లూర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన బట్టు శ్రీనివాస్‌ను మెజిస్ట్రేట్ న్యాయమూర్తి హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్ష విధించినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు..నిందితుడు శ్రీనివాస్ బోధన్‌కు చెందిన వాడని ఎస్సై అన్నారు.

నవీపేట: గత డిసెంబరు 29నుంచి ఈ నెల 3వరకు నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగిద్విచక్ర వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐవినయ్ తెలిపారు. శివతండా,మద్దెపల్లి, పొతంగల్‌తో పాటు ముల్లంగికి చెందిన మరొకరిని మంగళవారం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ మేజిస్ట్రేట్ నూర్జహాన్‌బేగం ఎదుట హాజరుపర్చగా వారికి న్యాయాధికారి 2 రోజుల జైలుశిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన టేకురమేష్ అనే వ్యక్తికి డ్రంకెన్ డ్రైవ్‌లో ఆర్మూర్ సెకండ్‌క్లాస్ న్యాయాధికారి రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ


షాపూర్‌లో చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నందిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని షాపూర్ గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ అందజేశారు. గ్రామానికి చెందిన నీరడి నాగు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ.38వేలు మంజూరు చేసింది. ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును మహిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దమ్మాయి శ్రీను, నీరడి సంతోష్, భోజన్న, నీరడి భోజన్న, ఆనంద్, కొమ్మె నరేందర్, భాస్కర్, చిన్నయ్య, నర్సయ్య, గంగారాం, గుర్రపు సాయన్న, పోషన్న తదితరులు ఉన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన నలుగురు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ పంపిణీ చేశారు.

కోనాసముందర్‌లో అపూర్వ సమ్మేళనం


మిత్ర సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కమ్మర్‌పల్లి,జనవరి7(ఆంధ్రజ్యోతి): కోనాసముందర్ ఉన్నత పాఠశాలలో 2014- 2015 విద్యాసంవత్సరం పదోతరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరుకుని తరగతిగదిలో కూర్చుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు.మరణించిన తోటి విద్యార్థులను గుర్తు చేసుకుంటూ.. వారికి ఘనంగా నివాళ్లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయులు నాగభూషణం, శ్రీనివాసమూర్తి గంగాధర్ పూర్వవిద్యార్థులు మారుతి, గణేష్, అపూర్వ, అమూల్య, మనోజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఆడిపాడుతూ ఉల్లాసంగా గడిపారు.

మూల మలుపులు..
మృత్యు పిలుపులు!

- నసురుల్లాబాద్‌లో ప్రమాదకరంగా మూలమలుపులు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- ఇటీవలే మూలమలుపు వద్ద ఆటో, బొలెరో ఢీ
- ప్రమాదంలో మృతి చెందిన నాందేడ్ వాసి ఉష


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాందేడ్ వాసి ఉషా (ఫైల్)



నిజామాబాద్-బాన్సువాడ ప్రధాన రహదారిపై మూలమలుపులు

నసురుల్లాబాద్, జనవరి7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుచోట్ల ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని బాన్సువాడ-నిజామాబాద్ ప్రధాన రహదారిపై అటవీ ప్రాంతంలో, ప్రయాణికులకు మూలమలుపులు ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో ప్రయాణికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు విడిచిన సంఘటనలు సైతం ఉన్నాయి. రాత్రి సమయంలో మూల మలుపుల వద్ద దూరం నుంచి వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా మండల సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆరోపణలు సైతం ఇటీవలే నాందేడ్ నుంచి బాన్సువాడకు వస్తున్న ఆటో, బాన్సువాడ నుంచి వర్ని వెళ్తున్న బొలెరో మూలమలుపు వద్ద బొలెరో ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నాందేడ్ వాసి ఉష అక్కడికక్కడే మృతిచెందింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన కూడళ్లలో,


మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రయాణికులకు ప్రమాదాల నుంచి రక్షించాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
● చంద్రం, నసురుల్లాబాద్



నిజామాబాద్ - బాన్సువాడ ప్రధాన రహదారిపై గల మూల మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ప్రయాణీకులకు ఇబ్బందులు ఆ దారి గుండా ప్రయాణించాలంటేనే భయపడుతున్నారు. మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరుగకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి. సూచికబోర్డులు ఏర్పాటు చేస్తే అమాయకులను ప్రమాదాల నుంచి రక్షించాలి.

ఫటా..ఫట్...

ఉపాధి హామీ కూలీలకు
పని కల్పించమే లక్ష్యం
● తాడ్వాయి మండల ఇన్‌చార్జి ఏపీవో కృష్ణగౌడ్



తాడ్వాయి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపాధిహామీ కూలీలకు పని కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మండల ఇన్‌చార్జి ఏపీవో కృష్ణగౌడ్ చెప్పారు. ఉపాధి కూలీలకు కల్పిస్తున్న పనులపై 'ఆంధ్రజ్యోతి'తో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: తాడ్వాయిలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి?

ఇన్‌చార్జి ఏపీవో: మండలంలో మొత్తం 9,678 జాబ్‌కార్డులు ఉన్నాయి. కూలీల సంఖ్య మొత్తం 17,856 కూలీలు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: 2024-25 సంవత్సరంలో ఎంత మంది కూలీలకు పని కల్పించారు ? ఎంత ఖర్చు చేశారు?

ఇన్‌చార్జి ఏపీవో: ఈ ఆర్థిక సంవత్సరంలో 1,46,048 మంది ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించాం. మొత్తం రూ.3 కోట్లా 60 లక్షలు ఖర్చు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఉపాధిహామీ పథకంలో ఎన్ని రకాల పనులు చేశారు?

ఇన్‌చార్జి ఏపీవో: మండలంలో మొత్తం 35 రకాల పనులు చేశాం. వీటికి సుమారు రూ.3కోట్లా 65లక్షలు ఖర్చు చేశామని అన్నారు.

ఆంధ్రజ్యోతి: వేసవి కాలంలో ఏయే పనులు చేశారు?

ఇన్‌చార్జి ఏపీవో: చెరువులు పూడికతీత, కందకాలు తవ్వడం, చెట్లు నాటడం తదితర పనులను చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: ఉపాధిహామీలో ప్రస్తుతం ఏ పనులు చేపడుతున్నారు?

ఇన్‌చార్జి ఏపీవో: ప్రస్తుతం ఉపాధి హామీలో కోళ్ల ఫారాలు, పశువుల పాకలు, ఇంకుడు గుంతలు, బీడు భూముల అభివృద్ధి ఫామ్ పండ్స్, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, మ్యాజిక్ షో పీట్లు, బోర్‌వెల్ రీచార్జి పనులను చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని నర్సరీలు ఉన్నవి?

ఇన్‌చార్జి ఏపీవో: మండలంలో మొత్తం 18 నర్సరీలను ఏర్పాటుచేశాం. ప్రతీ గ్రామంలో మొక్కలను పెంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం ఎన్ని మొక్కలను నాటారు?

ఇన్‌చార్జి ఏపీవో: ప్రస్తుతం మండలంలో 70వేల మొక్కలను నాటాం. వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకుంటున్నాం.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

మౌలిక సదుపాయాల పనులకు నిధుల మంజూరు

బిచ్కుంద, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలో ఆయామండలాలు, గ్రామాల్లో నీటి సరాఫరా, మురికి నీటి కాల్వల పనులు, సీసీ రోడ్డు పనుల కోసం రూ.92.5 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల హయాంలో జుక్కల్ నియోజకవర్గానికి మంజూరైన వెన్నో ఇతర నియోజకవర్గాలకు తరలివెళ్లాయని అన్నారు. వెనుకబడిన నియోజక వర్గానికి 2022లో కేంద్రియ విద్యాలయం మంజూరు కాగా జుక్కల్‌లో కాకుండా నిజామాబాద్‌కు తరలించారని అన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్రప్రజా ప్రతినిధులతో మాట్లాడి వెనక్కి తీసుకువచ్చి మద్నూర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రిజర్వాయర్ నిర్మాణానికి నిజాంసాగర్ లేదా పుల్కల్‌లో కట్టేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ కింద లక్షన్నర భూములకు సాగునీరు విడుదల కాగా, జుక్కల్ నియోజకవర్గంలో కేవలం 5వేల ఎకరాలలోపే సాగునీరు అందుతుందని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చేస్తు లెండి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. సిరిసిల్ల నుంచి పిట్లం వరకు హైవే రోడ్డు జుక్కల్ గుల్లా నుంచి బాన్సువాడ వరకు 4 వరుసల రోడ్డు, మద్నూర్ నుంచి మధ్యమార్గం సిర్పూర్, బోధన్‌రోడ్డుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, అధ్యక్షుడు గంగాధర్, సీనియర్‌నాయకులు విఠల్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూన్ నాటికి నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉండాలి
● జడ్పీ సీఈవో చందర్ నాయక్

లింగంపేట, జనవరి7 (ఆంధ్రజ్యోతి): జూన్‌లో వర్షాలు కురిసే నాటికి నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉండాలని నర్సరీలలో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని జడ్పీసీఈవో చందర్ నాయక్ అన్నారు. ఆయన మంగళవారం లింగంపేట మండలంలోని నల్లమడుగులో ఈజీఎస్‌లో ఏర్పాటు చేసిన నర్సరీ బెడ్లను ఆయన పరిశీలించారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కంపోస్ట్ షెడ్‌ను ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్లతో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. ఐకేపీ కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సురేందర్, ఎంపీడీవో నరేష్, ఏపీఎం మలహరి, ఏపీఎం శ్రీనివాస్‌లు ఉన్నారు.

ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు
● ఏడీఏ అరుణ

బీర్కూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎరువులు, పురుగుల మందులను ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏడీఏ అరుణ హెచ్చరించారు. మంగళవారం ఆమె బీర్కూర్ మండలంలో పర్యటించారు. ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. మొదట దామరాంచ సహకార సంఘానికి చేరుకుని యూరియా నిల్వలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీచేశారు. ఎంతమొత్తం తెచ్చారు.. ఎంతమేర విస్తరించారు.. ఎంతమేర స్టాక్ ఉందనే వివరాలను రిజిస్టర్‌లో చూసి యూరియా నిల్వలను పరిశీలించారు. అనంతరం బీర్కూర్‌లో ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. అనంతరం రైతువేదికలో ఎరువులు, పురుగుల మందుల దుకాణా యజమానులతో సమావేశమయ్యారు. ఎరువులు, పురుగుల మందులను ఎంఆర్‌పీకే విక్రయించాలని, రైతులకు బిల్లులను తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్‌లను మెయింటెనెన్స్ చేయాలన్నారు. యూరియా కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఒకవేళ యూరియా ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. వెంటనే ఎరువులను తెప్పించి రైతులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏఓ కార్తీక్, ఏఈఓ మీనా, అనుష తదితరులు ఉన్నారు.


బీర్కూర్‌లో ఎరువులు, పురుగుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ

సమగ్రశిక్షా ఉద్యోగుల
సమ్మె తాత్కాలిక విరమణ


డీఈవోకు సమ్మె విరమణ నోటీసు ఇస్తున్న ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గత 30 రోజులుగా సమగ్రశిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తాత్కాలిక విరామం ప్రకటించారు. ఈ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను కలిసి మంగళవారం సమ్మె విరమణ పత్రాన్ని అందజేసి విధుల్లోకి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, త్రిసభ్య కమీషన్‌కు సిఫార్సు చేసినట్లు సోమవారం జరిగిన చర్చల్లో ఉప ముఖ్యమంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొ ని సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారన్నారు. తాత్కా లికంగా సమ్మెను విరమిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రసాద్, నగేష్‌గౌడ్, అంబదాస్‌రావు, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం!

● పిచ్చిమొక్కలతో నిండిపోయిన డ్రైనేజీ ● దోమల బెడదతో ఇబ్బందులు


అసంపూర్తిగా ఉన్న మురుగు కాల్వలు

పెర్కిట్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్, మామిడిపల్లి సరిహద్దులో గల 23వార్డుకు చెందిన శ్రీరాంనగర్‌కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. మురుగు కాల్వలు పిచ్చిమొక్కలతో నిండిపోయి అధ్వానంగా తయారయ్యాయి. శ్రీరాంనగర్ కాలనీ, విద్యానగర్‌కాలనీకి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలం 200 గజాల వరకు ఉంటుంది. ఈ స్థలంలో పిచ్చిమొక్కలు, నిర్మాణం లేని డ్రైనేజీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నుంచి దుర్వాసన రావడంతో చుట్టు పక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు జ్వరాల బారిన పడుతున్నామని వాపోయారు. ప్రభుత్వ స్థలం చుట్టు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణం చేపట్టి స్థానికులకు అనుకూలంగా ఓపెన్ జీమ్, కమ్యూనిటీహాల్ వంటి నిర్మాణాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు కాలనీవాసులు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. గతంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆర్మూర్ పర్యటనలో భాగంగా ఈ కాలనీలో ఉన్న డ్రైనేజీ పరిశీలించి నిర్మాణం చేపడతామని తెలిపారని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటివరకు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాల్వలను పూర్తి చేయలేదని అధికారులు, స్థానిక నాయకులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా ఓపెన్‌జీమ్, కమ్యూనిటీహాల నిర్మించేలా చర్యలు తీసుకోవాని ప్రజలు కోరుతున్నారు.

దోమల బెడద ఎక్కువై జ్వరాల బారిన పడుతున్నాం
● రాము, స్థానికుడు



కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలం చుట్టూ డ్రైనేజీ కాల్వలు అసంపూర్తిగా ఉన్నాయి. చుట్టుపక్కల పిచ్చి మొక్కలు నిండి పోయి ఉంది. దీంతో దోమలు, దుర్వాసన రావడంతో జ్వరాల బారిన పడుతున్నాం. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

● ల్యాబ్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటు ● మరమ్మతులు, సైన్స్ పరికరాల కొనుగోలుకు నిధులు
● నేరుగా కాలేజీల బ్యాంకు ఖాతాలో జమ ● జిల్లాలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

ఆంధ్రజ్యోతి పరిశీలన


ల్యాబ్‌లో ప్రయోగాలు చేస్తున్న ఇంటర్ విద్యార్థులు (ఫైల్)

ఎల్లారెడ్డి, జనవరి7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అవసరమైన రసాయనాలు, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే కాలేజీ ప్రిన్సిపాల్ బ్యాంకు ఖాతాలో నిధులు జమ అయ్యాయి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయి. ఇంటర్ రెండో సంవత్సరంలో మాత్రమే ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులలో ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తారు. చాలా కాలేజీల్లో ల్యాబ్‌లు అధ్వానంగా ఉండడంతో పాత పరికరాలతోనే ప్రయోగాలు చేస్తున్నారు. అవసరమైన రసా యనాలు లేకపోవడంతో ప్రయోగాలు అంతంత మాత్రంగానే మారాయి.

● ల్యాబ్ ఆధునికీకరణకు రూ.25 వేలు


జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం సుమారు 2,567మంది, ద్వితీయ సంవత్సరం 2,160 మంది చదువుతున్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేసేందుకు ప్రతీ కళాశాలకు 25 వేల చొప్పున నిధులు డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ విడుదల చేసింది. ఏడేళ్ళ తర్వాత కాలేజీలకు సర్కారు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో ల్యాబ్ మరమ్మత్తులు, పరికరాలు, రసాయనాల కొనుగోలు, ఫర్నీచర్ సమకూర్చనున్నారు.

● సీసీ కెమెరాలకు రూ 12 వేలు

ప్రాక్టికల్ పరీక్షలు జరిగే గదుల్లో గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అవి అరకోరాగానే ఉన్నాయి. ప్రస్తుతం సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రభుత్వం ఒక్కో కళాశాలకు రూ. 12 వేల చొప్పున జిల్లాలో మొత్తం 20 కళాశాలకు 19 కళాశాలలకు రూ.12వేల చొప్పున, నిజాంసాగర్ ప్రభుత్వజూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున మంజూరు కాలేదు. నిజాంసాగర్ జూనియర్ కళాశాలకు కూడా సీసీ కెమెరాలు ల్యాబ్ సైన్స్ పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు నోడల్ అధికారి సలాం తెలిపారు. 19 కళాశాలలకు నిధులు మంజూరు చేసింది ప్రిన్సిపాల్ ఖాతాలో జమ చేయడం జరిగింది. నాలుగు గదుల్లో కెమెరాలను బిగించాలని నిర్దేశించింది. ఇకపై ప్రాక్టికల్ పరీక్షలను సీసీ కెమెరాల ద్వారా నేరుగా ఇంటర్ బోర్డు కార్యదర్శి పర్యవేక్షించనున్నారు . సిసి కెమెరాలు ఏర్పాటుతో ప్రాక్టికల్స్ పరీక్షలపై పారదర్శకత పెరుగుతుందని కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పేర్కొన్నారు.

విద్యార్థులకు అందని అల్పాహారం

● ఉదయం ఆకలితోనే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ● అల్పాహారం అందించాలంటున్న తల్లిదండ్రులు



ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

మద్నూర్, జనవరి7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదోతరగతి విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఉదయం 8-15 గంటలకే స్టడీఅవర్స్ ప్రారంభించడంతో గ్రామీణప్రాంతాల నుంచి వచ్చేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం 7గంటలకే బయలుదేరే విద్యార్థులకు ఇంటివద్ద వంట కాకపోవడం, పాఠశాలల్లో అల్పాహారం అందించకపోవడంతో చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు. పదో తరగతిలో వంద శాతం ఫలితాల సాధనకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యార్థులు సాధారణ బోధనతో పాటు ఉదయం సాయంత్రం అదనంగా గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఉదయం వచ్చిన పిల్లలకు సాయంత్రం వేళ అల్పాహారం అందించకపోవడంతో ఆకలితోనే తరగతులు వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందించి ఆకలి తీర్చితే మరింత ఉత్సాహంతో చదివివిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశముంది. పదో తరగతి విద్యార్థులు ఉదయం 9గంటల వరకే పాఠశాలకు వస్తున్నారు. దూర ప్రాంతాల వారు ఉదయం 7గంటలకే ఇంటి నుంచి బయలుదేరుతున్నారు. తోటి విద్యార్థుల మాదిరిగానే మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. వీరికి ప్రతీరోజు ఉదయం 8-15 గంటల నుంచి 9-15 వరకు, సాయంత్రం 4-15 గంటల నుండి 5-15 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తిరిగి ఇంటికి సాయంత్రం 7 గంటల వరకు చేరుకుంటున్నారు. ప్రత్యేక తరగతుల్లో ఎలాంటి పౌష్టిక ఆహారం అందించలేకపోవడంతో ఆకలితో విద్యార్థులు పాఠాలు అర్థంకావడం లేదని విద్యార్థులు తమ తల్లిదండులకు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ బడుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా ఉంటున్నారు. వీరికి ఇంటివద్ద కూడా సరైన పౌష్టికాహారం అందడం లేదు. దీంతో అనారోగ్యానికి గురికావడంతోపాటు చదువులో వెనుకబడే అవకాశం ఉంది. పదోతరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల సమయంలో అల్పాహారం అందించేందుకు గతంలో మాదిరిగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

● పథకం నిలిచిపోవడంతోనే ఇబ్బందులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉదయం 9గంటల లోపు పాఠశాలలకు చేరుకుంటారు. ఇంటి వద్ద ఏమీ తినకుండానే వస్తుంటారు. విద్యార్థులు అల్పాహారం తీసుకోకుండా రావడంతో ఆకలితో ఇబ్బందులు తప్పడం లేదని భావించిన గత ప్రభుత్వం పాఠశాలల్లో అల్పాహారం పథకం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఇడ్లీ, ఉప్మా, పొంగల్ ఇలా అల్పాహారంగా ఇచ్చేవారు. ఈపథకాన్ని మరింతగా మెరుగుపరచాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు భావించిన కార్యరూపం దాల్చలేదు. నిలిచిపోయిన ఈ పథకాన్ని పునరుద్ధరించే ఆవశ్యకత ఉందని తల్లిదండ్రులు భావిస్తున్నారు.


ట్రేసా డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

సంక్రాంతి లోపు తహసీల్దార్ల ఎన్నికల తిరుగు బదిలీలు

● ట్రేసా డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి హామీ

నిజామాబాద్ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి లోపు తహసీల్దార్ తిరుగు బదిలీలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రేసా) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లో జరగగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం రూపొందించిన నూతన భూభారతి చట్టాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సంక్రాంతి లోపు తహసీల్దార్ల ఎన్నికల తిరుగు బదిలీలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కాకతీయ'లో క్రీడోత్సవం ప్రారంభం


క్రీడలను ప్రారంభిస్తున్న కేవోఎస్ డైరెక్టర్ రామోజీరావు

నిజామాబాద్ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సుభాష్‌నగర్ కాకతీయ ఒలంపియాడ్ స్కూల్‌లో మంగళవారం క్రీడోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో మూడు రోజుల పాటు పోటీలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సెల్వరాజ్, కేవోఎస్ డైరెక్టర్ రామోజీరావులు హాజరై పోటీలను ప్రారంభించారు. విద్యార్థులంతా క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు వెళ్లాలని కేవోఎస్ డైరెక్టర్ రామోజీరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దిగంబర్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఫణిందర్, సుచరిత, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వంజరి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మహేష్‌కుమార్‌గౌడ్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా వంజరి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. డిచ్‌పల్లి కేఎన్ఆర్ గార్డెన్‌లో వంజరి సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోనేకర్ భూమయ్య, కరిపె రవీందర్, బోడికె జనార్ధన్, పోతన్‌కర్ రాజేశ్వర్, తులసీదాస్, దాత్రిక భాస్కర్, పటేవార్ రాజు, కరిపె మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలండర్ ఆవిష్కరించిన వీసీ

డిచ్‌పల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలండర్‌ను టీయూ వీసీ ప్రొ యాదగిరి రావు, చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థుల పక్షాన పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ నూతన క్యాలండర్‌ను రూపొందించడం అభినందనీయమని వీసీ యాదగిరి పేర్కొన్నారు. ఈ క్యాలండర్ ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, తెలంగాణ వర్సిటీ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ సాయి కుమార్, చందు, సంజయ్, గౌతమ్, విజయ్ పాల్గొన్నారు.

టీయూలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

డిచ్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ యూనివర్సిటీలో ఏబీవీపీ ఖేల్ ఉత్సవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను మంగళవారం వీసీ యాదగిరి రావు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఉంటుందని ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్, ఏబీవీపీ నాయకులు శివ, అమృత్ చారి, సాయి, నాగరాజు, సమీర్, అక్షయ్, లెనిన్, అజయ్, మోహన్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు పూర్వవైభవం తీసుకొస్తాం

● రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, తదితరులు

ఖిల్లా, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ మార్కెట్ యార్డుకు పూర్వ వైభవం తీసుకొస్తామని, రైతులకు మెరుగైన వసతులను కల్పిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రైతులు పండించిన పసుపును వ్యవసాయ మార్కెట్‌కు తరలించే సమయంలో బాగా ఉడకబెట్టి ఎండిన నాణ్యమైన పసుపును అమ్మకానికి తీసుకొని రావాలని అటువంటి పసుపునకు మంచి ధర వచ్చే అవకాశాలు ఉంటాయని రైతులు దీనిని గమనించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ప్రచార వాహనాలను మంగళవారం ఆయన వ్యవసాయ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ జాతీయ స్థాయిలో పేరున్న పసుపు కొనుగోలు కేంద్రం అని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం రైతుల పక్షాన నిలబడి వారి ఇబ్బందులను తొలగిం చేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో పసుపు సాగు చేసే ప్రాంతాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పి స్తామన్నారు. అలాగే మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రైతులు తీసుకొచ్చిన ఉత్పత్తులకు ధర రాని పక్షంలో వారు కోల్డ్ స్టోరేజీలో నిలువ ఉంచుకునే సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంచందర్, ముని పల్లి సాయరెడ్డి, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిశోర్ ఇనాని, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, డైరెక్టర్లు మల్లేష్, పిసిసి డెలిగేట్ శేఖర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపరిం టెండెంట్ లాబాన్, తదితరులు పాల్గొన్నారు.

హామీలపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు

● రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తున్నందుకే తమ పార్టీ నేత కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఫార్ములా ఈకార్ రేస్‌లో సంబంధం లేకున్నా కేసు పడెతున్నారని ఆయన అన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే కావాలనే బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రయత్నం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏసీబీ సంస్థ ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వానికి జేబు సంస్థ అని ఆయన అన్నారు. ఈ కార్ రేస్ నిర్వహించడం వల్ల రాష్ట్రంతో పాటు దేశానికి కూడా పేరు వచ్చిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన కాళేశ్వరం నుంచి మిషన్ భగీరథ వరకు అవినీతి జరిగిందని గ్లోబల్ ప్రచారం చేసిన సీఎం ఇప్పుడు అవి వదిలిపెట్టి ఫార్ములా ఈరేస్ ముందుకు తెచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయని రెండు పార్టీల నేతలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అధిష్టానంతో పాటు చంద్రబాబు నాయుడు అధిష్టానం కూడా ఉందని ఆయన ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడరని అన్నారు. సమావేశంలో పార్టీ నేతలు ఎస్ఏ అలీమ్, రామ కృష్ణారావు, సుజిత్‌సింగ్‌ఠాకూర్, శంకర్, సత్య ప్రకాశ్, రాజు, నవీద్ ఎక్బాల్ పాల్గొన్నారు.

వంద రూపాయల కోసం ఘర్షణ

● ఐదుగురిపై కేసు నమోదు

ఖిల్లా, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వంద రూపాయల కోసం స్విగ్గీ డెలివరీ బాయ్‌తో ఘర్షణకు దిగిన ఘటన నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల అమ్మ వెంచర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. కొందరు యువకులు స్విగ్గీ ద్వారా తినే పదార్థాలను ఆర్డర్ చేశారు. దానిని తీసుకొచ్చిన డెలివరీ బాయ్‌ని ఆర్డర్ క్యాన్సల్ చేయాలని సూచించగా డెలివరీ బాయ్ జునైద్ వెయిటింగ్ చార్జీలు, సర్వీస్ చార్జీల నిమిత్తం 100 రూపాయలు చెల్లించాలని యువకులను కోరారు. దీంతో రెచ్చిపోయిన ఆ యువకులు డెలివరీ బాయ్‌తో వాగ్వాదానికి దిగి డబ్బులు ఇవ్వడానికి ససేమీరా అన్నారు. డెలివరీ బాయ్ జునైద్ మరో ఇద్దరు డెలివరీ బాయ్‌ల సహకారంతో అక్కడికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని చెప్పగా అక్కడే ఉన్న ఐదుగురు యువకులు శశాంక్, విఘ్నేష్, విజయ్, రేహాన్, అర్బాస్‌లు జునైద్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అపస్మారక స్థితిలో ఉన్న జునైద్‌ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, దాడిపై జునైద్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాల్గవ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. సమాచారం అందుకున్న నగర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుని పరిస్థితిని తెలుసుకున్నారు.

కొనసాగుతున్న పతంగుల దుకాణాలపై సోదాలు

ఖిల్లా, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పతంగుల దుకాణాలపై పోలీసుల సోదాలు కొనసాగుతున్నాయి. నిషేధిత చైనా మాంజను విక్రయిస్తున్న వారిని గుర్తించి వారికి జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు.ఇచార్జీ పోలీసు కమీషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పతంగుల దుకాణాలపై సీసీఎస్, టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జీ ఏసీపి.నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య సిబ్బంది ఆధ్వర్యంలో రెండవ టౌన్ పరిధిలోని పతంగుల దుకాణాలపై సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాల్లో మంగళవారం పతంగుల దుకాణాలపై సోదాలు నిర్వహించి 15బాబిన్ల చైనా మాంజను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 15వేలు ఉంటుందని తెలిపారు. చైనా మాంజను విక్రయిస్తున్న యజమానులైన మహ్మద్ అశ్రఫ్, మహ్మద్ ఫైమద్‌అలీలపై కేసునమోదు చేయాలని రెండవ టౌన్ పోలీసులకు ఆదేశించారు.

కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన

డిచ్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని, డిమాండ్ చేస్తూ అధ్యాపకులు టీయూ పరిపాలన భవనం ఎదుట ప్ల కార్డులు చేతపట్టుకొని మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.


పురుగు మందుల దుకాణాన్ని పరిశీలిస్తున్న వాజీద్ హుస్సేన్

యూరియా కొరత ఉందనే ప్రచారాన్ని నమ్మొద్దు

● జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్

సిరికొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా కొరత ఉందనే ప్రచారాన్ని రైతులెవరూ నమ్మొద్దని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మొక్క జొన్న, జొన్నసాగుపై వాజిద్ హుస్సేన్ మాట్లాడారు. యాసంగి సీజన్‌లో జిల్లా రైతాంగం సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. పంటలకు సరిపడా ఒకేసారి తీసుకోకుండా దశల వారీగా యూరియాను తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. నెలవారి ప్రణాళికలో భాగంగా యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రయివేట్ డీలర్లకు సప్లయి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు సహకార సంఘాలు, ప్రయివేట్ డీలర్ల ద్వారా ఎరువులను అందుబాటులో ఉం చుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని సహకార సంఘాలకు ఇప్పటి వరకు 1514 మెట్రిక్ టన్నుల యూరి యాను సప్లయి చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని ఎరువుల, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నర్సయ్య, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

డిచ్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షల్లో ఒత్తిడి జయించి పరీక్షల్లో రాణించే విధానంపై విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. డా. జలగం తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సరైన లక్ష్యాలు ఏ విధంగా ఎంచుకోవాలి, వాటిని ఏ విధంగా సాధించాలి అనే అంశంతోపాటు పరీక్షల్లో ఒత్తిడి నివారన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఐఈవో రవికుమార్, ప్రిన్సిపాల్ చంద్రవిఠల్ పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలన్నీ అమలు చేస్తుంది

● బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. డిచ్‌పల్లిలోని కేఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఎంత కష్టమైనా వీటిని సవరించుకుంటూ అమలు చేస్తున్నారని అన్నారు. నిధులకు ఇబ్బందులు ఏర్పడుతున్నా పూర్తి స్థాయిలో అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసిన రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేస్తారని అన్నారు. భరోసాను పంట పండించే రైతులందరికి అందిస్తామని ఆయన అన్నారు. కార్యకర్తలు పూర్తిస్థాయిలో వీటిని ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజల మనోభావాలను గౌరవించాలి..

: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

పార్టీ నేతలు, ప్రభుత్వం, కార్యకర్తలు, ప్రజల మనోభావాలను గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గతంలో పదేళ్ల పాటు కార్యకర్తలతో పాటు నేతలు అనచివేతకు గురయ్యామని ఆయన అన్నారు. స్థానిక సంస్థల్లో గెలిస్తేనే రాబోయే రోజుల్లో మళ్లీ అధికారంలోకి వస్తామన్నారు. ఏళ్ల తరబడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. మధ్యలో వచ్చి చేరిన వారికంటే పార్టీ వెంట ఉండి పనిచేసిన వారికే అవకాశాలు కల్పించాలన్నారు. ఇప్పటికే ఏ పదవులు రాకుండా ఉన్న పార్టీ కార్యకర్తలు, నేతలు మనోవేధనకు గురవుతున్నారని వారిని ఆదరించి స్థానిక సంస్థల్లో గెలిచే విధంగా చూడాలన్నారు. రైతు రుణమాఫీపై అపోహాలు ఉన్నాయని వాటిని తొలగించి రైతులందరికి వర్తించే విధంగా చూడాలని ఆయన కోరారు. రెండులక్షలలోపు రుణంపైన స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. రైతుభరోసాను కూడా పంటపండించే వారందరికి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వీటన్నింటిని ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఎన్నికల్లో గెలిచే విధంగా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నేతలంతా పాల్గొన్నారు.

ఆన్‌లైన్ యాప్‌లో అడ్డగోలు వడ్డీ వసూళ్లు!

(ఐదో పేజీ తరువాయి)

లేకుండా ఉండేలా లోన్‌లు ఇస్తారు. ఇలా రూ.3 వేలు మొదలు రూ.1లక్ష వరకు లోన్ ఇస్తారు. అందులో మళ్లీ ప్రాసెసింగ్‌చార్జీల క్రింద కొంత నగదు కట్‌చేసుకుని మిగిలిన నగదును యూపీఐ పేమెంట్స్ యాప్‌ల ద్వారా పంపించి అప్పులు అంటగడతారు. వారు ఇచ్చిన లోన్ తిరిగి చెల్లించేందుకు లోన్‌తీసుకున్న నగదు ఆధారంగా వారం రోజుల నుంచి 20 రోజులు మాత్రమే సమయం ఇస్తారు. సకాలంలో చెల్లించకపోయిన నాటినుంచి మొదలవుతుంది వారి దోపిడీ పర్వం. ఆ తర్వాత నుంచి వారు అడిగినంత చెల్లించకపోతే అసభ్య పదజాలంతో మాట్లాడడం నుంచి మొదలుకొని వేధింపుల వరకు, పరువుపోయేలా లోన్‌తీసుకున్నవారి పేర్లను జోడిస్తూ కాంటాక్ట్స్‌లో ఉన్న వారికి సందేశాలు పంపడంతో వారి ఆగడాలు కొనసాగుతాయి.

ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో బోధించాలి

(ఐదో పేజీ తరువాయి)

మాత్రం రోజు 70 నుంచి 80 మంది రోగులు వస్తున్నట్లు రికార్డు మెయింటేన్ చేస్తున్న అందులో ఒకరిద్దరికి ఫోన్‌లో సంప్రదించగా వారు తాము నిజామాబాద్ వాసులం కాదని జవాబు ఇవ్వడంతో ఎమ్మెల్యే విస్తుపోయారు. దవాఖానాకు వచ్చే రోగులను కనీసం పట్టించుకోకుండా, మందులు ఇవ్వకుండా ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా విధులను నిర్లక్ష్యం చేస్తున్న దవాఖానా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడి సెంటర్‌ను సందర్శించారు. అలాగే డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ కల్పన మల్లేష్‌గుప్త, బీజేపీ నాయకులు పవన్ ముందడ, బంటు ప్రవీణ్, తారక్ వేణు, వనిత, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడిని ఖండించిన ఎమ్మెల్యే

నిజామాబాద్ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ చేసిన దాడులను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడారు. కార్యాలయంపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ మారిందన్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ భౌతిక దాడులు చేయడం దిగజారిన రాజకీయాలకు నిదర్శనం అని ఆయన విమర్శించారు. ఈ రకమైన హింస వల్ల ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు. కుట్రపూరితమైన దాడిని ప్రోత్సహించిన సీఎం బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చెప్పుకునే ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదని రౌడీల పాలన అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నామని ప్రజాస్వామ్యానికి తాము కట్టుబడి ఉన్నామని దీన్ని అసమర్థతగా భావించవద్దని ఆయన అన్నారు. ఇదే పునరావృతమైతే ఫలితాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. ప్రధానిని కించపరిచే విధంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాగొళ్ల లక్ష్మీనారాయణ, సుధీర్, శంకర్, మాయావర్ సాయిరాం పాల్గొన్నారు.

స్నేహితుడు అని చెప్పి రూ.లక్షా 63 వేలకు టోకరా


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై రామకృష్ణ

ధర్పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడు అని చెప్పి ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో ఉన్నానని చెప్పి రూ.లక్షా 63వేల 100 కాజేసిన సంఘటన ధర్పల్లి మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలను ఎస్సై రామకృష్ణ వివరించారు. గ్రామానికి చెందిన ప్రసాద్ నవంబరు 1న మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తన స్నేహితుడు రవి మాదిరిగా ఫోన్ చేశాడు. తనకు ఆరోగ్యం బాగాలేదని ఆసుపత్రిలో ఉన్నానని డబ్బులు పంపించాలని ప్రాదేయపడ్డాడు. దీంతో ప్రశాంత్ తన స్నేహితుడి ఆరోగ్యం కోసం తన అకౌంట్ నుంచి రూ.లక్షా 63వేల 100లను అతను చెప్పిన అకౌంట్‌లోకి బదిలీ చేశాడు. మరుసటి రోజు ప్రశాంత్ ఆసుపత్రిలో ఉన్న తన మిత్రుడు రవికి ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ చేయగా తాను ఆరోగ్యంగానే ఉన్నానని తనకు ఎలాంటి డబ్బులు రాలేదని సదరు వ్యక్తి ప్రశాంత్‌కు చెప్పగా నివ్వెరపోయాడు. విషయం తెలుసుకున్న ప్రశాంత్ తాను సైబర్ క్రైమ్‌కు గురైనట్లు తెలుసుకొని సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసి మంగళవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి మోసపోయినట్లు పిటిషన్ చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గుర్తుతెలియని నెంబర్లతో అప్రమత్తంగా ఉండాలని గతంలో పలుమార్లు ప్రజలకు అవగాహన కల్పించామని అయినా మోసానికి గురవుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలు గుర్తించి జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన చెప్పారు. అపరిచిత నెంబర్లు, మెస్సేజ్‌లు, కనిపించే లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.160	రూ.275	రూ. 295
వెన్‌కాబ్(కిలో)	: రూ.165	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.79400	రూ.73250	రూ.930

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (10.20, 2.45)
: మార్కో (7.10)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (10.15)
స్క్రీన్-2 : ముఫాసా (తెలుగు 3డి) (11.00, 1.50, 4.40, 7.30)
: పుష్ప-2 (10.20)
స్క్రీన్-3 : మార్కో (11.05)
: పుష్ప-2 (హిందీ) (2.10)
: పుష్ప-2 (తెలుగు) (6.15)
: బేబీజాన్ (హిందీ) (10.40)
స్క్రీన్-4 : కార్వన్ ది హంటర్ (ఇంగ్లీష్) (11.00, 5.00)
: మార్కో (1.55, 10.50)
: కార్వన్ ది హంటర్ (తెలుగు) (7.55)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మ్యాక్స్ (10.25, 1.20, 10.30)
: మార్కో (4.10)
: పుష్ప-2 (7.00)
స్క్రీన్-2 : ముఫాసా (11.00, 1.20)
: పుష్ప-2 (4.10)
: మార్కో (7.45, 10.30)
స్క్రీన్-3 : పుష్ప-2 (1.10, 10.00)
: ముఫాసా (తెలుగు 3డి) (5.00, 7.30)

దేవి: మార్కో (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : మ్యాక్స్ (2.00, 9.00)
: కార్వన్ ది హంటర్ (11.00, 6.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్: యుఐ (11.00, 2.00, 6.00, 9.00)

- నిజామాబాద్ అర్బన్